@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శనివారం 13, ఏప్రిల్ 2024 || పేజీలు: 04



# మానుకోట ఎవరిదో?

- ముగ్గురూ సీనియర్ నేతలే కావడంతో ఆసక్తి
- తమను విస్మరించారన్న కోపంలో ఆదివాసీలు

నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-ఏప్రిల్12:

మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురువుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్‌టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. ముగ్గురు సీనియర్ నేతలవడం, ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారవడంతో ఆసక్తి నెలకొంది. మిగతా 3లో..









# గురుకుల క్రీడారంగంలో ఆణిముత్యాలు

## డిండి బాలికల రెసిడెన్షియల్‌లో అథ్లెటిక్స్ అకాడమీ ఏర్పాటు..

## క్రీడలతో పాటు పలు రంగాల్లో ముందుండేందుకు ప్రత్యేక శిక్షణ



- జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్, కాంస్య పతకాలు
- బడుగు, బలహీనవర్గాల విద్యార్థుల జీవితాలను మారుస్తున్న తెలంగాణ గురుకులాలు
- క్రీడల్లో పేరు తీసుకురావడమే లక్ష్యమంటున్న బాలికలు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 12:

బడుగు బలహీన వర్గాల విజ్ఞత కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సాంఘి క సంక్షేమ గురుకుల పాఠశాలలను నెలకొల్పడం జరిగింది. పేద పిల్లల జీవితాలు వెలుగులు నింపేందుకు నాడు గురుకు లాల సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో చదువుతోపాటు క్రీడారంగంలో రాణించేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చురుకైన విద్యార్థినీలను ఎంపిక చేసి ఒక గురుకులంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ శిక్షణ 2019 నుండి నేటి వరకు ఇవ్వడం జరుగుతుందని గురుకుల మిగతా 2లో..



# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- మిల్లర్ల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై అధికారులతో సీఎం సమీక్ష

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్ 12:

రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తే, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై అధికారులతో సీఎం సమీక్షించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకు నేది లేదని హెచ్చరించారు. రైతుల నుంచి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల.. లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. మిగతా 2లో..





# సెల్‌ఫోన్ చిచ్చు..

- రిపేరు చేయించలేదని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్య
- మరో ఘటనలో తండ్రిని హతమార్చిన తనయుడు
- మంచిర్యాల జిల్లాలో ఘటన..

నేటి ఫోకస్ న్యూస్, మంచిర్యాల-ఏప్రిల్12:

సెల్‌ఫోన్ గొడవులు ఇద్దరి ప్రాణాలు బలిగొన్నాయి. సెల్‌ఫోన్ రిపేరు చేయించలేదని ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా, సెల్‌ఫోన్ గొడవలో ఓ యువకుడు తండ్రినే హతమా ర్చాడు. ఈ రెండు విషాద ఘటనలు మంచిర్యాల జిల్లాలోనే జరగడం గమనార్హం. మిగతా 2లో..

# భారీగా నకిలీ కరెన్సీ పట్టివేత

- మైలర్‌దేవ్ పల్లిలో 7లక్షల విలువ చేసే రూ.500 ఫేక్ కరెన్సీ సీజ్

2




# జమ్మూకు రాష్ట్రహోదా పునరుద్ధరణ

- 60ఏళ్లుగా కాశ్మీర్‌ను పీడిస్తున్న సమస్యను దూరం చేసాం
- కాశ్మీర్ ప్రచారంలో మోడీ

2





# సిబీఐ కస్టడీకి ఎమ్మెల్సీ కవిత

- సీబీఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్
- తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఏప్రిల్12:

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. మిగతా 2లో..



## వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సుధీర్ కుమార్

- పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్12:

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

# సెల్‌ఫోన్ చిచ్చు..

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల్లోకి వెళితే.. సెల్‌ఫోన్ బాగు చేయించలేదని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ప్యాగ సారక్క, స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. అయితే కూతురు సాయిసుమా(19) సెల్‌ఫోన్ బాగు చేయించమని తల్లిదండ్రులను అడిగింది. దీంతో తరచూ సెల్‌ఫోన్ పాడు చేస్తున్నావని తల్లి మందలించింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవని, కొద్ది రోజుల తర్వాత బాగు చేయిస్తామని చెప్పింది. అన్న అడిగితే బాగు చేయిస్తారు కానీ తాను అడిగితే మాత్రం ఏమీ చెయ్యరు అంటూ సాయిషుమా మనస్తాపానికి గురైంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిసుమా మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇదిలావుంటే మంచిర్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సెల్‌ఫోన్ గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలి తీతీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని రామకృష్ణాపూర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు రాయమల్లుకు(62) రాకేష్ అనే కుమారుడు ఉన్నాడు. సెల్‌ఫోన్ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో ఆవేశానికి గురైన రాకేష్ తండ్రి రాయమల్లు తలపై రోకలి బండతో కొట్టి హతమార్చాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# భారీగా నకిలీ కరెన్సీ పట్టివేత

నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి-ఏప్రిల్12:

రంగారెడ్డి జిల్లా మైలర్‌దేవ్ పల్లిలో భారీగా నకిలీ కరెన్సీని పట్టుకున్నారు. పోలీసులు.7 లక్షల విలువ చేసే 500 రూపాయల ఫేక్ కరెన్సీనీ సీజ్ చేశారు శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు. ఏపీలోని చిత్తూరు జిల్లాకు చెందిన గంగరాజు, అభినందన్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి 10కట్టల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో ఫేక్ కరెన్సీ ప్రింటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. పక్కా సమాచారంతో మైలార్ దేవ్ పల్లిలోని మెహిఫిల్ రెస్టారెంట్ దగ్గర నకిలీ నోట్లను అమ్ముతున్న నిందితులిద్దరిని పోలీసులు పట్టుకున్నారు. 500 రూపాయల నోట్ల కట్టలలో కింద మీదా అసలు నోట్లు పెట్టి మధ్యలో నకిలీ నోట్లు పెట్టారు. నకిలీ 500 రూపాయల నోటు పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండవలసిన చోట చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించారు. వారి నుంచి 6.62 లక్షల విలువ చేసే 500 రూపాయల 10 కట్టలను స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలంటూ సూచిస్తున్నారు.



# జమ్మూకు రాష్ట్రహోదా పునరుద్ధరణ

నేటి ఫోకస్ న్యూస్, శ్రీనగర్-ఏప్రిల్12:

త్వరలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలోలేదని, ప్రజలు తమ ఆకాంక్షలు వారి ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చని వెల్లడించారు. నన్ను నమ్మండి. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న సమస్యను దూరం చేస్తాను అని వెల్లడించారు. ఉగ్రవాద భయం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు వంటివి లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని హామీ ఇచ్చారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. ఉదంపుర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఈ విధంగా స్పందించారు. దశాబ్దాల తర్వాత కశ్మీర్‌లో ఎన్నికలకు ముందు తీవ్రవాదం, బంద్‌లు, రాళ్ల దాడులు, సరిహద్దు ఘర్షణలు వంటి సమస్యలు తలెత్తకపోవడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశాం. విపక్షాలకు ఈ ప్రాంతాభివృద్ధిపై పట్టింపులేదు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించే అవకాశం లభించింది. ఐఐఎం, ఐఐటీ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు పునాది పడింది. అవినీతి నిర్మూలన జరిగింది' అని మోదీ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనేది బీజేపీ తీసుకున్న అతిపెద్ద సాహసోపేత మైన నిర్ణయం. ఇది అందరికీ సమాన రాజ్యాంగ హక్కులను కల్పిస్తుందని అన్నారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ చేప వీడియోపై విమర్శలు వ్యక్తమైన వేళ ప్రధాని మోడీ కూడా తీవ్రంగా స్పందించారు. వసంత నవరాత్రి సమయంలో ఇదేంటని పలువురు భాజపా నేతలు ప్రశ్నించారు. తేజస్వీ యాదవ్ 'సీజనల్ సనాతన వాదని', ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. ఈ వీడియోపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఏం తిన్నా మాకు సమస్య లేదు. కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని నేను వ్యతిరేకిస్తాను. వారు నవరాత్రుల సమయంలో మాంసాహారం తింటారు. ఆ వీడియోలను చూపిస్తూ ప్రజలను ఆటపట్టిస్తారు అని విమర్శించారు. అలాగే అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ గైర్హాజరుకావడాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. రామ మందిరం అనేది భాజపాకు ఎన్నికల అంశం అని కాంగ్రెస్ చెప్తోంది. కానీ అది ఎప్పటికీ ఎన్నికల అంశం కాదని స్పష్టం చేయాలను కుంటున్నా. భాజపా అనేది లేకముందే ఈ మందిరం కోసం పోరాటం జరిగింది. విదేశీ దురాక్రమణదారులు మన ఆలయాలను ధ్వంసం చేసినప్పుడు.. మతపరమైన ప్రాంతాలను రక్షించుకునేందుకు భారత ప్రజలు పోరాడారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు పెద్దపెద్ద బంగ్లాల్లో ఉంటారు. కానీ రామ్‌లల్లా టెంట్ మార్చే విషయానికి కొచ్చేసరికి వెనుదిరిగారని దుయ్యబట్టారు. బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా నిలిచిందని ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. నవరాత్రుల సందర్భంగా ఇండియా కూటమి నేతలు మాంసాహారం తీసుకుంటారు. ఇండియా కూటమి భారత సంస్కృతి విస్మరించిన బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. కూటమి నేతలకు ప్రజల మనోభావాలతో పని లేదు. విలువలు పట్టించుకోరు. విభజన రాజకీయాలకు పాల్పడతారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ప్రతిపక్షాలు దూరంగా ఎందుకున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ప్రాణ ప్రతిష్ఠను ఎన్నికల కార్యక్రమంగా అభివర్ణించారు. అయితే రామమందిర పోరాట ఉద్యమం 500 ఏళ్లకుపైనే నడిచిందని ఆ పార్టీకి తెలియదా. తమ బుజ్జగింపు రాజకీయాలను కొనసాగించే క్రమంలో ఇండియా కూటమి నేతలు పెద్ద బంగ్లాలలో నివసించారు. కానీ రామ్‌లల్లాను డేరాకి పరిమితం చేశారు. బీజేపీ రాముడికి ప్రపంచమే అబ్బురపడే గుడిని నిర్మించింది.

# గురుకుల క్రీడారంగంలో ఆణిముత్యాలు

(మొదటి పేజీ తరువాయి..)

బాలికల క్రీడల ఆణిముత్యాలు నేటి ఫోకస్ న్యూస్ తో శుక్రవారం తెలిపారు. నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 40 మందికి క్రీడారంగంలో స్పెషల్ అథ్లెటిక్స్ అకాడమీ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం గురుకు ల సెక్రెటరీ, స్పోర్ట్స్ అధికారి రామ్ లక్ష్మణ్, సంబంధించిన ఆర్సీఓల కృషి ద్వారా క్రీడార రంగంలో మరింత ముందుకు దూ సుకు వెళ్తున్నామని బాలికల క్రీడా కారులు తెలిపారు. గురుకులాల పుణ్యమా అంటూ మేము విద్యతోపాటు క్రీడారంగంలో ఆల్



ఇండియా స్థాయిలో ఎన్నో గోల్డ్ మెడల్స్, కౌంశ్య పథకాలతో పాటు మరెన్నో పథకాలు సాధించమని తెలిపారు. పేదరికంలో జన్మించిన మాకు ఈ స్థాయిలో ముందుకు తీసుకు పోవడం పట్ల మాకెంతో సంతోషంగా ఉందంటున్నారు. గురుకులాల్లో చదువుకున్నందుకు మేమెంతో గౌరవ పడుతున్నామని తెలిపారు. 5వ.తరగతి నుండి డిగ్రీ వరకు మాకు చదువుతోపాటు అనేక రంగాలలో ముందుకు తీసుకు వెళ్తున్న గురుకులాల సెక్రెటరీ ప్రత్యేకతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో క్రీడారంగంలో మరెన్నో ఉన్నత పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాత లు తీసుకొచ్చే విధంగా ముందుకు వెళ్తామని క్రీడల విద్యార్థినిలు తెలిపారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఘాట్ పై రన్నింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరిగెత్తడంలో మాకు ఎవరు సాటిరారని గురుకులాల అధికారులే మాకు దేవుళ్ళు అంటూ సంతోషంతో వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల శిక్షణ మాస్టర్ పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్న సీఎం.. కర్షకులు ధాన్యాన్ని ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు.

# సీబీఐ కస్టడీకి ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి..)

సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. కవితే రూ.100కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారంది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు కాసేపట్లో తీర్పు వెల్లడించనుంది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆమె తరఫు లాయర్ విక్రమ్ చౌదరి ఈ నెల 6న కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన కోర్టు పిటిషన్‌ను కొట్టేసింది.

# ఏపీ ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా..

- **ఫస్టియర్‌లో 67శాతం, సెకండియర్‌లో 78శాతం ఉత్తీర్ణత**
- **84శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు తొలిస్థానం**
- **81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా**
- **ఫెయిలయిన వారికి మేలోనే సప్లిమెంటరీ పరీక్షలు**
- **అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి**

నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-ఏప్రిల్12:

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయ స్థానం, 84శాతంతో విశాఖ జిల్లాకు తృతీయ స్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1నుంచి 20వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. ఫెయిల్ అయిన విద్యా ర్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసు కోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

# వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సుధీర్ కుమార్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కేటీఆర్, హరీశ్‌రావు సేకరించి ఓ నిర్ణయానికి వచ్చారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ను తాటి కొండ రాజయ్య కూడా ఆశించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు కూడా వెళ్లారు. రాజయ్యకు టికెట్ కన్ఫర్మ్ అని అనుకున్నా రు. కానీ చివరి నిమిషంలో సుధీర్ కుమార్ ను కన్ఫర్మ్ చేసి ట్విస్ట్ ఇచ్చారు కేసీఆర్. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీచేస్తున్నారు.

# డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తావా: కడియం

నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-ఏప్రిల్12:

తనకు ఎప్పుడైనా డబ్బులు ఇచ్చావా?.. దమ్ముంటే నిరూపించాలని అరూరి రమేష్ కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అరూరి రమేష్ ఒకప్పుడు తన దగ్గర సాధారణ కార్యకర్తగా ఉన్నాడని.. ఆయన్ను క్లాస్ వన్ కాంట్రాక్టర్‌ను చేశానన్నారు. తన ద్వారా ఎదిగిన ఆరూరి రమేష్ తనకు వెన్నుపోటు పొడిచాడని కడయం మండిపడ్డారు.శుక్రవారం ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తన కూతురు ఇక్కడే పుట్టి పెరిగిం దని.. ఇక్కడే ఉద్యోగం చేసిందని.. తన క్లాస్‌మెట్‌ను ప్రేమ వివాహం చేసుకుందని చెప్పారు. తన కూతురు.. చదువుల్లో ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్‌ను ఉపయోగించుకుందని అన్నారు. మతం మారి నంత మాత్రాన కులం మారదని 2017లో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. పిల్లలకు తండ్రి కులం వర్తిస్తుందని.. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ లో తన కూతురు పెళ్లి చేసుకుందన్నారు. తన పనితీరే.. తన పెట్టుబడి.. అదే తన కూతురిని గెలిపిస్తుందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ కేవలం తన ఒక్కడి వెంట పడడానికి కారణం ఏంటో అర్థం కావడం లేదని.. మాదగిలకు ద్రోహం చేస్తున్న వ్యక్తి మంద కృష్ణమాదిగ అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటుందని.. రాజ్యాంగాన్ని మారిస్తే రిజర్వేషన్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలకు రాజ్యాంగంపై అవగాహన లేదని.. పదేళ్ల మోడీ పాలనలో చేసింది ఏమీ లేదు.. కాబట్టి వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారన్నారు.

# ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదు

- **ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు**
- **చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి**
- **14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్12:

రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ' తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాదిగలను విస్మరించిన కాంగ్రెస్

**- వారికి ప్రాధాన్యం తగ్గిందన్న మందకృష్ణ**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్12:

కాంగ్రెస్ పార్టీ మాదిగలను అణగదొక్కుతున్నదని కాంగ్రెస్ పార్టీ తీరుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాదిగలు ఎందుకు ప్రాతినిధ్యం వహించటం లేదని ప్రశ్నించారు. మోత్కుపల్లి నరసింహులుకు ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవనం ప్రారంభోత్సవానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎందుకు ఆహ్వానించలేదని సూటిగా ప్రశ్నించారు. ఈ మూడింటికి కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ముస్లిం ఉన్నాడు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింగా కనీసం మంత్రి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 10 ఏండ్లు రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటాడన్న షబ్బీర్ అలీకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఒక ముస్లిం అయ్యుండి మంత్రివర్గంలో నలుగురు రెడ్లకు అవకాశం ఇచ్చి ఒక ముస్లింకి అవకాశం ఇవ్వకపోతే అడిగేది పోయి ఇలా మాట్లాడటం ఏమిటన్నారు. షబ్బీర్ అలీ నువ్వు ప్రభుత్వ సలహాదారుడివి సలహాలు ఇవ్వు, పొగడకు అని సూచించారు.

# ఓటమి భయంతో బిజెపి అభ్యర్థి
# ఆరూరి రమేష్ ఫ్రస్టేషన్




**వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 12:**
ఓటమి భయంతో బీజేపీ నాయకుడు ఆరూరి రమేష్ ప్రస్టేషన్లో తనపై, తన కుమార్తె కడియం కావ్య పై రకరకాల విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నేత, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా స్పందించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ ఓటమి ఖాయమని తెలిసి రకరకాలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హనుమకొండ కాంగ్రెస్ భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం, తన బిడ్డ, వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్య తో కలిసి మాట్లాడారు. వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ దిగజారుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారినందుకు తాను డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని, ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ నేతల నుంచి డబ్బులు తీసుకున్నట్లు ప్రచారం చేస్తున్నారని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల నుంచి తాను ఒక్క రూపాయి తీసుకున్నట్టు నిరూపిస్తే వరంగల్ ఎంపీ అభ్యర్థిగా తన కుమార్తె కడియం కావ్య పోటీ నుంచి తప్పుకుంటుందని సవాల్ చేశారు. ఆరూరి కూడా బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారని ఆయన మర్చిపోతున్నట్లు కడియం గుర్తు చేశారు. పార్టీ మారిన అరూరి మమ్మల్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. నా జీవితం తెరచిన పుస్తకం మీ మాదిరిగా భూకబ్జాలకు అక్రమాలకు పాల్పడలేదని, రియల్ ఎస్టేట్, కోట్ల ఆస్తులు సంపాదించలేదని ఫైర్ అయ్యారు. ఓఆర్ ఆర్ పక్కన భూకబ్జాలు, మండలానికో గెస్ట్ హౌస్ల వ్యవహారం చూసి వర్ధన్నపేటలో నిన్ను ఓడించారంటూ ఆరూరిపై తీవ్ర విమర్శలు చేశారు. కబ్జాలు అక్రమాలను చూసి ప్రజలు తిరగబడిన విషయం అప్పుడే మరిచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు. టిడిపిలో సామాన్య కార్యకర్తగా ఉన్న ఆరూరి రమేష్ ను క్లాస్ 1 కాంట్రాక్టర్ గా మార్చింది నేనంటూ చెప్పారు. ఒక దళితుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా ఎదగాలని భావించి అప్పటి ఎస్ఈ తో మాట్లాడి ఎస్సారెస్పీ కాంట్రాక్ట్ ఇప్పించానని గుర్తు చేశారు. నేను కాదు వెన్నుపోటు పొడిచింది%ా% నువ్వే అంటూ రమేష్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో నువ్వు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలిచేందుకు నేను సహకరించాను. 2018లో కూడా సహకరించాను, కానీ ఈసారి నేను ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసినందున ప్రచారంలో పాల్గొనలేదన్నారు. ఎంపీ అభ్యర్థిగా కూడా రమేష్‌కే అవకాశం ఇవ్వాలని నేను కెసిఆర్‌కు, ఆ పార్టీ అధిష్టానానికి సూచించాను.. కానీ నువ్వు బీజేపీలో చేరిపోయి నన్ను విమర్శించడం సిగ్గుచేటన్నారు.వెన్నుపోటు పొడిచి పార్టీ మారింది నువ్వన్నారు. పదేళ్ల కాలంలో ప్రధాని మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని విమర్శించారు. చట్టాల పైన గాని, రాజ్యాంగం పైన గాని కనీస అవగాహన లేకుండా బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కావ్య ఎస్సీ కాదని మాట్లాడడం నీచమైన విషయం అన్నారు.



### కృష్ణ మాదిగ విమర్శలు హాస్యాస్పదం..

మంద కృష్ణ నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడని, అందుకు కారణం మంద కృష్ణ చెప్పాలని కడియం డిమాండ్ చేశారు. మాదిగలకు ద్రోహం చేసింది నేను కాదు మంద కృష్ణ అంటూ విమర్శించారు. బీజేపీకి ముస్లిం, క్రిస్టియన్, దళితులంటే గిట్టదు మూడవసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం రిజర్వేషన్ ఎత్తివేస్తాం అంటున్నారు. రిజర్వేషన్లు ఎత్తివేస్తే దళితుల పరిస్థితి ఏంటి అంటూ ప్రశ్నించారు. బీజేపీకి సపోర్ట్ చేస్తున్నావ్ అంటే మాదిగలకు ద్రోహం చేసినట్టు కాదా అన్నారు. ఈ రోజున ఏ రాజకీయ పార్టీ నిన్ను నమ్మే పరిస్థితి లేదని కృష్ణ మాదిగ నుద్దేశించి అన్నారు. ఈ విషయంలో మాదిగలు, దళితులు ఆలోచన చేయాలని కోరారు.

### కుల, మతాల చిచ్చు పెట్టే కుట్ర: కడియం కావ్య

కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు తీసుకురావాలని బీజేపీ దేశవ్యాప్తంగా చేస్తున్న కుట్రలను ఈ రోజున వరంగల్లో అమలుచేయాలని ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య విమర్శించారు. తనపై కులం, మతం పేరుతో బీజేపీ అభ్యర్థి రమేష్ ఆరోప ణలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వివాహము, తన కులము, ప్రాంతం పట్ల ఆరోప ణలు చేయడం చూస్తే జాలేస్తుందన్నారు. నేను తెలం గాణ బిడ్డను. వరంగల్లోనే పుట్టాను. వరంగల్ లోనే పెరిగాను. ఇక్కడే చదివాను. ఇక్కడే నీ కళ్ళముందే వర్ధన్నపేట లోనే ఉద్యోగం చేశాను. రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వారసురాలిని. నీ కళ్ళముందే పెరిగాను. ఇప్పుడు కొత్తగా రమేష్ కులం, మతాన్ని ముందుకు తీసుకురావడం సిగ్గుచేటన్నారు.

### కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు: రేవూరి

వరంగల్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గెలవలేని పరిస్థితుల్లో బీజేపీ అభ్యర్థి రమేష్ తన పాత బి ఆర్ ఎస్ ఆరోపణలనే చేస్తున్నారని విమర్శించారు. కావ్య కులాన్ని ఎత్తిచూపడం అంటే దిగజారి మాట్లాడమని మండిపడ్డారు. కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ సమిష్టిగా కృషి చేస్తుందని ప్రకటించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, పార్టీ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్‌లో గులాబీ జోరు

- జోరు పెంచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత
- వరుస భేటీలు, ఆత్మీయ సమావేశాలతో బిజీబిజీ
- భారీ మెజార్టీ ఖాయమన్న మాజీ మంత్రులు తలసాని, మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో మరోసారి బీహార్ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు దీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ఎన్నికల్లో జోరు పెంచారు. భేటీలు, ఆత్మీయ సమావేశాలతో దూసుకెళ్తున్నారు. అందులో భాగంగా పలువురు ముఖ్య నేతలతో నివేదిత భేటీ అయ్యారు. మాజీ మంత్రులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి లను వారి నివాసంలో నివేదిత భేటీ అయ్యారు. ప్రతి ఒక్క ఓటరును కలిస్తే బీఆర్ఎస్ కు భారీ మెజార్టీ ఖాయమని, దివంగత ఎమ్మెల్యే సాయన్న సేవలను కంటోన్మెంట్ ప్రజలు ఎన్నటికీ మరువబోరని చెప్పారు. ఆ ఎన్నికల ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన సాయన్న కుటుంబానికి ప్రజల్లో ఉన్న సానుకూలత నేపథ్యంలో మరింత ముమ్మరంగా ప్రచారం చేసి, భారీ మెజార్టీ సాధించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు టి.ఎన్ శ్రీనివాస్, రవికుమార్, దీనదాద్ యాదవ్, మురళి యాదవ్, ఆనంద్, పెంట శ్రీహరి, భాస్కర్ ముదిరాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# టవర్ ఎక్కి హల్‌చల్

**నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-ఏప్రిల్12:**
సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

# తీవ్ర విషాదం..

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-ఏప్రిల్12:**
గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్(26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# మానుకోట ఎవరిదో?

- ముగ్గురూ సీనియర్ నేతులే కావడంతో ఆసక్తి
- తమను విస్మరించారన్న కోపంలో ఆదివాసీలు

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-ఏప్రిల్12:**
మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురవుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్‌టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అభ్యర్థిగా ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను పార్టీలోకి తీసుకొని బిజెపి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారు కావడంతో ఎన్నిక ఆసక్తి కలిగిస్తున్నది. అయితే హబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీల ఆందోళన ప్రధాన పార్టీల అభ్యర్థులను కలవరపెడుతున్నది. అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్న తమను పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈసారి కూడా అవకాశం ఇవ్వలేదంటూ ఆదివాసీలు ఆందోళన చేపడుతున్నారు. మూడు ప్రధాన పార్టీ లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టికెట్లు కట్టబెట్టాయని ఆరోపిస్తున్నారు. ఈసారి తాము ఎన్నికల బరిలో నిలుస్తామని చెబుతున్నారు. ఈ పరిణామం రాజకీయ పార్టీలను కలవరపరుస్తున్నది. నియోజకవర్గం లో దాదాపుగా నాలుగు లక్షల ఓట్లు ఆదివాసీలవే ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే కొందరు ఆదివాసీ నేతలు ఎన్నికల రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో మద్దతు కూడగడుతున్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ఎన్నికల బరిలో దిగుతామని చెబుతున్నారు. ఆదివాసీలు తెరమీదకు రావడంతో పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎన్నికల నాటికి ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూడాల్సి ఉంది. 2009, 2014, 2019లో మూడుసార్లు జ రిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కోసారి ఎన్నికయ్యా రు. మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థిత్వాలు తేలడంతో పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు అసెంబ్లీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటలుగా ఉన్న ఈ నియోజకవర్గాల్లో తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ జెండా పాతింది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రెండుసార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. హబూబాబాద్ పార్లమెంటుకు 2009లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపిగా ఎన్నికయ్యారు. కేంద్రంలో ఏర్పడ్డ యుపిఎ-2 లో బలరాం నాయక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాం గ్రెస్ ద్వారా తెలంగాణ కోసం ఉద్యమించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన త ర్వాత తొలిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి టిఆర్ఎస్ విజయం దక్కించుకున్నది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రొఫెసర్ సీతా రాం నాయక్ విజయం సాధించారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపి సీతారాం నాయక్‌ను కాదని, టిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితను అధిష్ఠానం బరిలోకి దించింది. అప్పటికే రాష్ట్రంలో టిఆర్ఎస్ హవా ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై ఆమె విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బలరాం నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి కవిత, బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్ బిజెపి నుంచి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. మూడు ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు వ్యక్తులే ఈసారి మళ్లీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు. ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఇన్చార్జిగా ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత కూడా తన ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ నుంచి నేతలు ఫిరాయిస్తున్నా కేడర్‌తో మమేకం అవుతున్నారు. బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ కూడా పార్టీ శ్రేణులు కలుపుకొని ప్రచారంలో పాల్గొంటున్నారు. ముగ్గురికి కూడా నియోజకవర్గంలో పట్టు ఉన్నప్పటికీ ఎవరికి వారే తమ పట్టును మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు కూడా గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. ఒకరేమో సానుభూతి.. మరొకరేమో పార్టీ హవా? ఇంకొకరేమో బలీయమైన కేడర్ ఉందనే నమ్మకంతో ధీమాతో ఉన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలో ఆరుచోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇది కూడా తనకు ప్లస్ అవుతుందని ఆయన భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థి సీతా రాం నాయక్ మాత్రం ప్రధాని మోడీ హవాను నమ్ముకున్నారు. గతంలో టిఆర్ఎస్ ఎంపిగా పనిచేసినందున అప్పటి కేడర్ కూడా తనకు ఈ ఎన్నికల్లో సహకరిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నందున లాభిస్తుందని బిజెపి అంచనా వేస్తున్నది. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మాత్రం క్షేత్ర స్థాయిలో బలంగా ఉన్న కేడర్‌ను నమ్ముకుంటున్నది.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్..

- శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు
- ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- అడుగడుగున బ్యాండ్ భజంత్రీలతో ఆయా మండలాల ప్రజలు ఘన స్వాగతాలు
- అచ్చంపేట నడిబొట్టున భారీ ర్యాలీ
- కాంగ్రెస్ శ్రేణులు నూతన ఉత్తేజం
- ఎంపీ అభ్యర్థిని గెలిపించుకొని సోనియమ్మకు కానుకగా ఇద్దాం




**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 12:**
అచ్చంపేట నియోజకవర్గం పదర, అమ్రాబాద్, ఉప్పునుంతల మండలాలలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా శుక్రవారం మధ్యాహ్నం పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలిసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులతో స్వామి వారికి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆంజనేయ స్వామి ఆలయం నుండి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని ప్రారంభించారు. అక్కడి నుండి పదర మండల పరిధిలోని మద్దిమడుగు, మారేడుకు ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లం గుంట్ల గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. అడుగడుగున ప్రజలు ఎంపీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం ప్రజలు పలుకుతూ బ్యాండు భజంత్రీలతో, టపాసులు ఏడుస్తూ ప్రచారంలో ముందుకెళ్లారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన డాక్టర్ మల్లు రవి, నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు, ఈ ప్రాంత సమస్యలపై సుదీర్ఘంగా తెలిసిన వ్యక్తి డాక్టర్ మల్లు రవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ మల్లు రావు గెలుపుతో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి గెలుపుతో కృష్ణ నదిపై బ్రిడ్జ్ ఏర్పాటు, మద్దిమడుగు, ఇప్పలపల్లి గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగునీరు, త్రాగునీరు సమస్యను పరిష్కరించే కొన్ని దిశగా ముందుకు వెళ్తామన్నారు. నెట్వర్క్ సమస్యను కూడా గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానిగా అయితే ఈ దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడని తెలిపారు. కాబట్టి మన నాగర్కర్నూల్ నుంచి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మన ప్రాంతం జిల్లా రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రచార ఎన్నికలు ప్రజలకు తెలుపుతూ ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, యువకులు, అన్ని గ్రామాల పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్


శనివారం 13, ఏప్రిల్ 2024




# పుష్ప-2 ఆడియో రైట్స్ రూ.60 కోట్లు..

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ చిత్రంలో బన్నీ పుష్పరాజ్‌గా మరోసారి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ టీ సిరీస్ దక్కించుకున్నట్టు తెలిసిందే. తాజాగా ఎంత మొత్తానికి రైట్స్ దక్కించుకున్నారనే అప్‌డేట్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భూషణ్ కుమార్ ఆడియో రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు పెట్టాడని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే ఇప్పటివరకు అల్లు అర్జున్ కెరీర్‌లో ఏ సినిమా అందుకోని అరుదైన ఫీట్ పుష్ప ది రూల్ ఖాతాలో చేరిపోయినట్టే. ఇక పుష్ప ది రూల్ మ్యూజిక్‌పై మూవీ లవర్స్‌లో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ పుష్ప ఫ్రాంఛైజీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. మరి ఫస్ట్ పార్టుతో అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరి సీక్వెల్‌కు ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడని తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# షారూక్‌తో కలిసి పనిచేయడం ఇష్టం: ప్రియమణి




షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' వెబ్ సిరీస్ చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది.

# ఓటీటీలోకి వచ్చేసిన గామి..

విశ్వక్ సేన్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గామి'. కార్తిక్ శబరీష్ నిర్మాతగా వచ్చిన ఈ మూవీకి నరేష్ కుమరన్ సంగీతాన్ని అందించారు. మార్చి 8న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 12 నుంచి జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ స్నో కింగ్‌డమ్‌లో మీడియాతో ముచ్చటించింది. స్నో కింగ్‌డమ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించటం ఇండియాలోనే ఇదే తొలిసారి. దీంతో మరోసారి ఈ సినిమా వార్తలలో హైలెట్ అవుతోంది. ఈ కార్యక్రమంలో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఇంత తక్కువ ఉష్ణోగ్రతలో ఇలా స్నో కింగ్‌డమ్‌లో నిర్వహించాలనే ఐడియా అంతా కూడా జీ5 టీమ్ దే. ఇలాంటి ఐడియా నాకు ఎందుకు రాలేదని అనుకుంటున్నాను. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని కూడా ఇలా చలిలోనే చేసేవాడ్ని. గామి లాంటి సినిమాల కు మామూలుగా అవార్డులు, ప్రశంసలు వస్తుం టాయి.. కలెక్షన్లు రావని అంతా అనుకుంటారు. కానీ ఇది నా కెరీర్‌లో బిగెస్ట్ ఓపెనింగ్స్, కలెక్షన్ల ను సాధించింది. గామిలో కమర్షియల్ అంశాలేవీ ఉండవు. అయినా ఆడియెన్స్ చాలా బాగా ఆద రించారు. వారణాసిలోని ఘాట్‌లో శవాలు కాలు తున్నా కూడా ఓ 20 నిమిషాలు షూట్ చేశాం. చావుని వాళ్లు సెలెబ్రేట్ చేసుకున్నారు. అప్పుడు నాకు జీవితం చాలా చిన్నది అనిపించింది. ఇ లాంటి కథను నమ్మాలి. నాకు పెద్ద రిస్క్ అనిపించలేదు. ఓ లాప్ సినిమాను తీయడం కంటే.. ఇ లాంటి కథను నమ్మడం బెటర్. 'గామి'ని థియేటర్లో అందరూ చూశారు. మాకు మంచి రివ్యూలు ఇచ్చారు. ఓటీటీలోనూ మా చిత్రాన్ని ఆదరించా లని కోరుతున్నానని అన్నారు.




# కార్తికేయ కొత్త మూవీ.. భజే వాయువేగం

ఆర్ఎక్స్-100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.






# ఆకట్టుకోలేకపోయిన ఫ్యామిలీ స్టార్..

## చిన్నా చితక సినిమాలదీ అదేదారి

ప్రతి శుక్రవారం టాలీవుడ్‌లో చిన్న, పెద్ద సినిమాలు ఏవో ఒకటి విడుదలవుతూ ఉంటాయి. గత వారం విజయ్ దేవరకొండ నటించిన 'ఫామిలీ స్టార్' విడుదలైంది, అలాగే మలయాళంలో విజయవంతమైన సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో అనువాదం చేసి విడుదల చేశారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన సినిమాకి పరశురామ్ పెట్ల దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. అయితే ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా విజయం సాధించలేదు అనే చెప్పాలి. ఈ సినిమాకి ఎందుకో అంతగా ఓపెనింగ్స్ రాలేదు, అలాగే విమర్శకుల నుండి ఈ సినిమాకి ప్రసంశలు రాలేదు. ఈ సినిమా విడుదలకి ముందు చిత్ర నిర్వాహకులు ఇది ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ప్రచారం చేశారు. కానీ సినిమాలో ఆ మధ్యతరగతి కుటుంబ కష్టాలు ఎక్కడా కనిపించలేదని, అదీ కాకుండా రెండో సగం పూర్తిగా భిన్నంగా ఉందని చెపుతున్నారు. ఏమైనా ఎంతో ఆశలు పెట్టుకున్న ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికిలబడింది. విజయ్ దేవరకొండకి ఇది ఒక, అలాగే మృణాల్ ఠాకూర్‌కి టాలీవుడ్‌లో మొదటి ఫ్లాపు నమోదు చేసుకున్నారు అని అనలిస్ట్లు చెపుతున్నారు. ఇక మలయాళం సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో బాగానే నడిచింది అని చెప్పొచ్చు. ఈ సినిమా పట్ల ప్రేక్షకులు కొంచెం ఆసక్తిగానే చూసారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా మలయాళంలో ఎక్కువ డబ్బులు వసూలు చేసిన సినిమాగా చరిత్ర సృష్టించింది. మామూలుగానే మలయాళం సినిమాలు అంటే ఈమధ్య తెలుగు ప్రేక్షకులు చూస్తున్నారు, అందుకని ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర బాగానే నడిచింది అంటున్నారు. మూడు సినిమాలు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', 'లవ్ గురు', 'శ్రీరంగ నీతులు', విడుదలయ్యాయి. బాక్స్ ఆఫీస్ దగ్గర ఒక్క సినిమా ప్రభావం చూపించలేకపోయాయని అంటున్నారు. అంజలి నటించిన 50వ సినిమా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', కోన వెంకట్ రచన, నిర్మాత కూడా. అయితే ఈ సినిమాకి అసలు ఎక్కడా బజ్ కనిపించలేదని అనలిస్ట్లు అంటున్నారు. విజయ్ ఆంటోనీ నటించిన డబ్బింగ్ సినిమా 'లవ్ గురు' సినిమాకి కూడా ఓపెనింగ్స్ అస్సలు లేకుండా పోయాయని అంటున్నారు. ఈ సినిమాకి కూడా బజ్ లేదని అంటున్నారు. ఇంకో చిన్న సినిమా 'శ్రీరంగ నీతులు' విడుదలైంది, సినిమాకి మంచి పాజిటివ్ టాక్ వుంది, కానీ ప్రేక్షకులు మాత్రం కరువయ్యారు.